జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
గురువారం 25 జులై 2024



## ట్రాన్స్ జెండర్‌లకు సమాజంలో సముచిత స్థానం కల్పిస్తా

సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి. ఆర్ సి. : సమాజంలో ట్రాన్స్ జెండర్ లకు సముచిత స్థానం కల్పిస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని వెంగళరావు నగర్ రోడ్ లో ట్రాన్స్ జెండర్స్ మేరీ మాలకమ్మ వారి ఆధ్వర్యంలో మురిగి మాత మహెూత్సవం సందర్భంగా పూజ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై వారి సంప్రదాయాలు,పూజలు లో పాల్గొన్నారు.



# పెరగట్లే.. తగ్గట్లే!

### పది రోజులుగా ఏసీ మిర్చి క్వింటాల్ రూ.19,300

### ఖమ్మం మార్కెట్ చరిత్రలో ఇదే తొలిసారి

### అమ్ముకోవాలా.. వద్దా.. అని రైతుల అయోమయం

**ఖమ్మం వ్యవసాయం**

స్టాక్ మార్కెట్‌లో షేర్ల ధరలు ఎలా ఉంటాయో.. తేజా రకం మిర్చి ధరల పరిస్థితి కూడా ఇంచుమించు అదే తరహాలో కొనసాగుతోంది. అంటే ప్రతి రోజు ధర తగ్గొచ్చు లేదా పెరగవచ్చు. సీజన్‌లో మిర్చి పంటకు పలికిన ధరకంటే ఏసీలో నిల్వ ఉంచిన పంటకు ధర పెరగడం సర్వసాధారణం. కానీ.. ఈ ఏడాది ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. గత సంవత్సరం మార్కెట్‌కు పంట బాగా రాకపోవడంతో క్వింటాల్ రూ.22 వేల వరకు గరిష్ట ధర పలికింది. దీంతో ధర మరింత పెరగవచ్చనే ఉద్దేశంతో రైతులతోపాటు కొందరు ఖరీదుదారులు పంటను కోల్డ్ స్టోరేజ్‌ల్లో నిల్వ చేసుకున్నారు. అయితే పక్షం రోజులుగా పైసా తేడా లేకుండా జెండాపాటలో ఒకే ధర పలుకుతుండడం పట్ల రైతులు, అడ్తీ వ్యాపారులు ఆందోళనతోపాటు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఆది నుంచి అపరాలు, పత్తి, మిర్చి క్రయవిక్రయాలకు సంబంధించి జెండాపాట ద్వారా గరిష్ట ధర నిర్ణయం జరుగుతుంది. ఈ-నామ్ అమల్లోకి వచ్చిన తర్వాత పత్తి, అపరాలు మినహా మిర్చి క్రయవిక్రయాల్లో మాత్రమే జెండాపాట పాడుతున్నారు. ఖరీదుదారుల్లో పోటీతత్వం తీసుకురావాలనే ఉద్దేశంతో జెండాపాట నిత్యం ఉదయం 7: 30 గంటలకే నిర్వహిస్తారు. అయితే ఈ నెల 10 నుంచి 24వ తేదీ వరకు వరుసగా జెండాపాటలో తేజా రకం ఏసీ మిర్చి పంటకు క్వింటాల్ గరిష్ట ధర రూ.19,300 మాత్రమే పలుకుతున్నది.

దీంతో అటు రైతులు, కార్మికులు, అడ్తీ వ్యాపారులు సైతం నివ్వెరపోతున్నారు. జెండాపాటలో చాలామంది ఖరీదుదారులు పాల్గొంటున్నారు. పోటాపోటీగా పాట నడుస్తున్నప్పటికీ చివరకు రూ.19,300 వరకు వచ్చి ఆగిపోతున్నది. కరెక్టుగా అక్కడే ఎందుకు పాట ఆగుతుంది అర్థంకాని పరిస్థితి. పైగా ఎగుమతులు లేకపోవడం, జాతీయ మార్కెట్‌లో సైతం డిమాండ్ లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో గరిష్ట ధర తగ్గకుండా కాపాడుతున్నామని చెబుతున్నారు. ఇతర మార్కెట్‌లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ ఖమ్మం మార్కెట్లో కూడబలుక్కొని జెండాపాట దాటకుండా చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



# రుణ ప్రణాళిక జాడేది ?

### పంటల సీజన్ ప్రారంభమై రెండు నెలలైనా ఊసేలేదు

### అటు రైతుబంధు రాక.. ఇటు పంట రుణాలు లేక ఇక్కట్లు

### చివరికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న జిల్లా రైతులు

**ఖమ్మం**

పంటల సీజన్ ప్రారంభమై రెండు నెలలైనా జిల్లాలో రుణ ప్రణాళిక జాడలేకుండా పోయింది. ఇప్పటికే రావాల్సిన రైతుబంధు పంటల సాయం రాకపోవడం, ఇటు బ్యాంకుల నుంచి పంట రుణాలు అందకపోవడం వంటి కారణాలతో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. చివరికి అధిక వడ్డీ అయినప్పటికీ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ ఇక్కట్లు పడుతున్నారు. సాధారణంగా వ్యవసాయ సీజన్‌కు ముం దుగా జిల్లా యంత్రాంగం జిల్లాస్థాయి బ్యాంకర్లతో కలిసి పంట రుణాల ప్రణాళిక తయారు చేస్తుంటుంది. దానికి అనుగుణంగా బ్యాంకులన్నీ రైతులకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ సంవత్సరం వానకాలం సీజన్ ప్రారంభమై దాదాపు రెండు నెలలవుతోంది. కానీ.. ఇప్పటివరకూ లీడ్ బ్యాంక్ అధికారులు పంట రుణ ప్రణా ళికను ప్రకటించలేదు. దీంతో అదునులో ఉన్న అన్నదా తలకు పంట రుణాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతు న్నాయి. ఏటా వానకాలం సీజన్‌కు ముందు ఆ సంవత్సరం లోని వానకాలం, యాసంగి పంటలకు ఏయే బ్యాంకులు ఎంతమేర పంట రుణాలు, ఎంతమంది రైతులకు ఇవ్వబోతున్నాయో అనే వివరాలను జిల్లా అధికారులు సేకరిస్తారు.

## స్వీయ నియంత్రణ తోనే ప్రమాదాలు నివారణ... ఎంవిఐ.




సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి ఆర్ సి.: ఆర్టీసీ ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా సత్తుపల్లి ఆర్టీసీ డియం యు. రాజలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభ వారోత్సవాలు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎం.వి.ఐ యోగేశ్వర జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వేగ నియంత్రణ చేయటం ఇబ్బంది అవుతుంది అని, మూల మలుపులు వద్ద, ఓవర్ టేక్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మానసిక ప్రశాంతత లేకపోతే ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అనంతరం డిఎం మాట్లాడుతూ రోడ్డు పక్కన పాదాచార్యులు ఉంటారని, డ్రైవర్లు వాహనాలను నడిపే సమయంలో వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చు అని, ప్రమాదం జరిగితే కుటుంబంలో తీరని నష్టం చేకూరుతుందని, ప్రతి ఒక్కరు బాధ్యత, స్వీయ నియంత్రణతోనే ప్రమాదాల నివారించవచ్చు అని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ్ శ్రీ, ఆర్టీసి డ్రైవర్లు, ఎడిసిలు, సూపర్వైజర్లు కిన్నెర ఆనంద్ పాల్గొన్నారు.

## ధర్ముల మృతి కి సంతాపం తెలిపిన మునిసిపల్ చైర్మన్... మట్టా.



సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి ఆర్. సి : అందరికీ సుపరిచిత వ్యక్తి, ఆర్టీసీలో ముఠామేస్త్రి అయిన కర్నాటి ధర్ములు బుధవారం ఎన్టీఆర్ కాలనీలో గుండెపోటుతో మృతి చెందినాడు. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ కూసంపూడి మహేష్ ఆయన పార్థివ మృతదేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

## ట్రాన్స్ జెండర్ లకు సమాజంలో సముచిత స్థానం కల్పిస్తా...మట్టా.



సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి. ఆర్ సి. : సమాజంలో ట్రాన్స్ జెండర్ లకు సముచిత స్థానం కల్పిస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని వెంగళరావు నగర్ రోడ్ లో ట్రాన్స్ జెండర్స్ మేరీ మాలకమ్మ వారి ఆధ్వర్యంలో మురిగి మాత మహోత్సవం సందర్భంగా పూజ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై వారి సంప్రదాయాలు,పూజలు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ల సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమాజంలో మీకు సముచిత స్థానాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగులమీరా, కమల్ పాషా,ఆనంద్, భాస్కర్ తదితరులున్నారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రూ1,20లక్షల ఆర్థిక సహాయం... యువ భారత శక్తి.



సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి ఆర్ సి. : యువభారతశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణానికి చెందిన ఆది నరసింహారావు 4 సంవత్సరాల చిన్నారి ఆదిగుణ తన్విక అరుదైన కవసాకే అనే వ్యాధితో బాధపడుతూ చికిత్స చేపించుకోవడానికి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తూ యువ భారతి శక్తిని ఆశ్రయించారు. యువ భారతి శక్తి సభ్యులు సహకారాలతో సోషల్ మీడియా ద్వారా రూ:- 1,20,000 లక్షల ఫండింగ్ చేసి ఫౌండేషన్ సభ్యులు స్వయంగా చిన్నారి తన్విక ఇంటికి వెళ్లి తండ్రి నరసింహారావు కి బుధవారం అందించారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న తమ కుటుంబానికి ఆదుకొని తమ పాప కోసం ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు మరియు ఆపదలో ఆదుకున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ భారతి శక్తి సభ్యులు ఉన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం..


### ఉచిత తాగునీరు ట్యాంకర్ ను ప్రారంభించిన ఎస్సై కొండలరావు..



తల్లాడ, జులై 24 (ప్రజా జ్యోతి న్యూస్): ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రజలకు నీరు సౌకర్యార్థం ఉచిత ట్యాంకర్ ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చటం అభినందనీయమని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావుఅన్నారు. ఇటీవల మృతి చెందిన దగ్గుల కృష్ణవేణి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు దగ్గుల అప్పిరెడ్డి, లక్ష్మి కుమారి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ట్యాంక్ సేవలను ఎస్సై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివాహ శుభకార్యములకు తల్లాడ ప్రజలు ఈ వాటర్ ట్యాంక్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతి రెడ్డి. దగ్గుల శ్రీనివాసరెడ్డి, అప్పి రెడ్డి, శివారెడ్డి, నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, అమూల్య , కాంతారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భద్రారెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, రేగళ్ల పుల్లారెడ్డి, వజ్రాల వెంకటసుబ్బమ్మ, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ అనుమతులు మరియు లే అవుట్ ల అనుమతుల కోసం మధ్యవర్తుల ను ఆశ్రయించవద్దు





### - నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం కార్పొరేషన్ జూలై 24 ప్రజా జ్యోతి. టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా త్వరితగతిన ఆమోదించడం జరుగుచున్నదని ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 3, సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో ఒకటి, సుడా పరిధిలో (17), ఫైనల్ లే-అవుట్ల ఆమోదం కొరకై, మొత్తం (21) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ, లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిసిపి వికాస్, టిపిఓ సాయిరాం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి...ఎంపీపీ...

## సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ దొడ్డ హైమావతి.



సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి ఆర్ సి. : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్రావు అన్నారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షుతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో ఆమె మాట్లాడుతూ గత పది రోజుల నుంచి వర్షాలు పడుతుండటం రీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలకు ఇబ్బంది లేకుండా విష జ్వరాలు పై జాగ్రత్తగా ఉండాలని, టైఫాయిడ్ డెంగ్యూ, విస్తరించడంతో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పంచాయతీ లలో సిబ్బందితో డ్రైనేజీ క్లీనింగ్, మురికి నీరు నిలవకుండా, బ్లీచింగ్ చల్లించి జాగ్రత్త తీసుకోవాలని చూశారు.. అవసరమైతే పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ఏవో శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హులైన రైతులకు రుణమాఫీ ఖచ్చితంగా వస్తుందని హామీ ఇచ్చారు. ఈ సీజన్ లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలపై పరిష్కరించే విధంగా చూడాలని ఎంపీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, తాసిల్దార్ యోగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుంది.. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి జూలై 24 ప్రజా జ్యోతి. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో టాయిలెట్లు, త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ పరిశీలించి, మధ్యాహ్న భోజన తయారువాళ్ళతో సమస్యలు, వారి స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని ఆయన తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయం తో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని ఆయన తెలిపారు. ఉదయం అల్పాహారం తీసుకోవాలని, సరైన భోజనం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ఆటలపై దృష్టి పెట్టి, శారీరకంగా దృడంగా ఉండాలని ఆయన అన్నారు. ఇటీవల కల్వకుర్తిలో జరిగిన సౌత్ జోన్ క్రీడాపోటీల్లో ఫుట్ బాల్ క్రీడలో మూడో స్థానం పొందిన జట్టు బాలికలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.


## స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్






ఖమ్మం ప్రతినిధి జూలై 24 ప్రజా జ్యోతి.స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని తెలిపారు. స్మార్ట్ కిడ్జ పాఠశాల జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్న సామాజిక బాధ్యతతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం పాఠశాల సామాజిక బాధ్యతను తెలియజేస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ, తమ పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు తమ ప్రాంతంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ముజేమిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిధి జూలై 24 ప్రజా జ్యోతిఅమ్మ ఆదర్శ పాఠశాలల మిగులు పనులు ఆగస్టు నెలాఖరు లోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 955 పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టగా, 508 పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తయినట్లు, 447 పాఠశాలల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రతి 10 రోజులకు ఎన్ని పాఠశాలల పనులు పూర్తవుతాయో లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. ఇచ్చిన టైం లైన్ కు కట్టుబడి పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు అంతర్గతంగా సమీక్షలు చేసుకొని, రోజువారి పనుల పురోగతి జరిగేలా చూడాలన్నారు. పనులు తుది దశలో ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వెంటనే పూర్తయ్యేలా చూడాలన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల పనుల నమోదు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో టిజి ఇడబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన 177 పాఠశాలల అభివృద్ధి పనుల్లో 104 పనులు పూర్తి కాగా, 73 పాఠశాలల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇట్టి పనులు పీఆర్, ఆర్ అండ్ బి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ సిహెచ్. వేణు, పీఆర్ ఇఇ లు వెంకట్ రెడ్డి, శ్రీరాం కోటి నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ బి. రాజు, విద్యాశాఖ ప్రోగ్రాం అధికారి రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ సేన ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా గూగులోత్ రాజ్ కుమార్ నియామకం



ఖమ్మం జూలై 24 ప్రజా జ్యోతి. :ఖమ్మం జిల్లాలో ఇటీవలె జరిగిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో ఉపాధ్యక్షు లుగా గూగు లోత్ రాజ్ కుమార్ ను నియమిస్తూ నియమక పత్రాన్ని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ , సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ , సేవలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ కుల చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు . ఈ సందర్భంగా హెచ్ సురేష్ నాయక్ , పృధ్వి నాయక్ , బద్రునాయక్ , రాజు నాయక్ , సుశీల భాయ్ , కిషన్ నెహ్రూ నాయక్ తదితరులు నూతన ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు .

## మహిళాశక్తి కార్య క్రమాలుపై అవగహన సదస్సు

పాల్గొన్న కార్పొరేషన్ సభ్యులు మరియు మెప్మా సభ్యులు





ఖమ్మం కార్పొరేషన్ జూలై 24 ప్రజా జ్యోతి. : మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్య క్రమాలుపై గౌరవనీయులైన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సి.డి.యం.ఎ- మిషన్ డైరెక్టర్ సూచనలను అనుసరించి, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మరియు మెప్మావారి ఆధ్యర్వంలో రిసోర్సు పర్సన్ లకు పట్టణ సమాఖ్య సభ్యులకు అవగహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమ ఉద్దేశం తెలుపుతూ మహిళా సంగం సభ్యులు వారి యొక్క జీవనోపాధులను పెంచుకోవాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వము కల్పించిన మహిళాశక్తి క్యాంటీ న్సు, క్యాటరింగ్ సర్వీసులు, ఈ ఈవెంట్ మేనేజీమోట్స్, టైలరిగ్ హబ్ లు, డొమెస్టిక్ సర్వీలు చేసే అగ్రిగేటింగ్ యూనిట్స్ లాంటివి చేసుకొని ఆర్థిక అభివృధిలో ఖమ్మం నగరపాల సంస్థ యందు నలిని తెలిపనారు. మహిళాశక్తి కార్య క్రమాలు మొదల పెట్టటకు కావలిసిన అర్హత లను గురించి వివరించారు, రిసోర్సు ను పరిచయం చేపటం జరిగంది. ఇట్టి కార్యక్రం లో ఎ.యం.సి, డి.యం.సి, మెప్మా, ఎ.డి.యం.సి, టీ.యం.సి, సి.ఓలు పాల్గొనారు.


## కారేపల్లి పి హెచ్ సి నీ, సి హెచ్ సి గా మార్చాలని ఐద్వా.వ్యకాస డిమాండ్.



కారేపల్లి, జూలై 24 ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా ,వ్యకాస మండల కార్యదర్శిలు కొండబోయిన ఉమావతి, నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యధిక మంది గిరిజన, ఇతర పేదలు నివాసముండే ఏజెన్సీ మండల%శీ% కారేపల్లి ప్రభుత్వ హాస్పటల్ 8 బెడ్లు, ఇద్దరు డాక్టర్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా కొనసాగుతుందని, రోజు వారి200 నుండి 300 వరకు రోగులు వైద్య%శీ% పొందుటకు వస్తున్నారని, మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అఫ్ గ్రేట్ చేసి 50 పడకల హాస్పటల్ గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీజన్ వ్యాధులు ప్రబులుతున్న సందర్భంలో రోగులకు మందులు సక్రమంగా లేవని, ప్రైవేటు మందుల షాపులలో కొనుగోలు చేయాల్సి వస్తుందని, అన్ని రకాల మందులు ప్రభుత్వం తక్షణమే సప్లై చేయాలని వ డిమాండ్ చేశారు. అంతేకాక ఖాళీగా ఉన్న పోస్ట్ లు వెంటనే భర్తీ చేయాలని ,పల్లె దావఖానాల్లో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు . సర్వే చేసిన వారిలో చిత్తారు రమాదేవి, వై పద్మ, జి .కళ్యాణి, కే రమ్య,సిహెచ్ శ్రావ్యశ్రీ,పి. నాగేశ్వరరావు, బి. శ్రీనివాస్, తదితర మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.


# మహిళా శక్తి క్రింద లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి జూలై 24 ప్రజా జ్యోతి. :ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో మహిళా శక్తి కార్యక్రమ యూనిట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల వారిగా మహిళా శక్తి కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతంలో ఉన్న డిమాండ్ ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు. బ్యాంకు లింకేజ్ రుణాలతో పచ్చళ్ళ తయారీ, కిరాణా, మొబైల్ టిఫిన్, టైలరింగ్, మెకానిక్, టీ స్టాల్, మెడికల్ షాపు, ఫర్టిలైజర్ షాప్, మీ సేవా, పాడి పశువుల, పౌల్ట్రీ, బోటిక్, లాండ్రీ, బ్యూటీపార్లర్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని ఆయన తెలిపారు. ఇదివరకే సంబంధిత యూనిట్లను నడుపుతూ, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకే గ్రామం, ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూనిట్ క్యాచ్ మెంట్ ఏరియా లాభదాయకంగా వుండేలా చూడాలన్నారు. మెడికల్, ఫర్టిలైజర్, మీ సేవా తదితర యూనిట్లకు లైసెన్సులు తప్పనిసరి అని ఆయన తెలిపారు. మండలాల వారిగా గుర్తించి, ఎంపికయిన యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, వారం వారం వారిగా గ్రౌండింగ్ యూనిట్ల లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ నుండి, యూనిట్లు ఆయా వ్యాపారంలో నిలద్రొక్కుకోవడానికి కొంతకాలం పాటు అధికారులు పర్యవేక్షణ చేస్తూ, సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అన్నారు. సృజనాత్మక యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, డిపిఎం లు శ్రీనివాస రెడ్డి, రేవతి, దర్గయ్య, డి. శ్రీనివాస్, పద్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ కోసం రైతులతో సమావేశం.



కారేపల్లి, జూలై24,ప్రజాజ్యోతి: రైల్వే రెండవ లైను భూసేకరణ కోసం బుధవారం సింగరేణి గ్రామపంచాయతీలో రైల్వే అధికారులుమండల పరిదిలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి తహశీల్దార్ ఎస్. సంపత్ కుమార్ మాట్లాడుతూ డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు రెండవ రైల్వే లైను మంజూరు అయిందని ఈ లైన్ నిర్మాణంలో భాగంగా ప్రధాన అంశమైన భూసేకరణ కోసం రైల్వే, మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పోచారం వరకు భూసేకరణ కోసం సమావేశం పూర్తయిందన్నారు. రైల్వే అధికారులు నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించి భూమిని పొందడం జరుగుతుందన్నారు. సమావేశంలో రైల్వే అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ సర్వే చేస్తున్న క్రమంలో రైతులు తమ భూమిలో ఉన్న నిర్మాణ కట్టడాలు అనగా పైపులైను, చెట్లు, బావులు, సమాధులు లాంటివి ఉంటే వాటిని కూడా నమోదు చేయించాలని తద్వారా వాటికి సైతం నష్టపరిహారం అందుతుందన్నారు. చాలామంది రైతులు తెలియక భూమి మాత్రమే నమోదు చేస్తూ ఉంటారని తర్వాత ఆ భూములలో ఉన్న కట్టడాలకు సైతం నష్టపరిహారం కావాలని అడుగుతారని నమోదు చేయించిన వారికి మాత్రమే నష్టపరిహారం రైల్వే శాఖ చెల్లిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో సింగరేణి గ్రామంలో శివాలయం రోడ్డు వద్ద గల కల్వర్టును గత మరమ్మత్తుల సమయంలో రైల్వే అధికారులు పూడ్చివేయడంతో వరద నీటి వల్ల ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన జేఈ శ్రీకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఈ విషయాన్ని అధికారులకు తెలియజేస్తానని సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్య తిలక్ కిషోర్, సర్వేయర్లు అరుణ, బాసుమియా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



చింతకాని జులై 24 ప్రజా జ్యోతి : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా చింతకాని మండలంలో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్కే నాగులు మీరా గారికి మరియు పోలీస్ సిబ్బందికి, అలాగే మండల తాసిల్దార్ గారికి మరియు రెవెన్యూ సిబ్బందికి, అలాగే ఎంపీడీవో గారిని మర్యాదపూర్వకంగా కలిసి మండల అధ్యక్షులు కొండా గోపి తో పాటుగా భారతీయ జనతా మండల నాయకులు పాల్గొని మిఠాయి పంచటం జరిగింది.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన మాజీ సర్పంచ్ తిరుపతిరావు



బోనకల్,జూలై 24,ప్రజా జ్యోతి: మండల పరిధిలోని ఆళ్లపాడు–బోనకల్ వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు పై గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది గమనించిన గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాజీ జెడ్పీటీసీ భానోత్ కొండా ఆర్థిక సహాయంతో బుధవారం శ్రమదానం చేశారు.రోడ్డుపై ఉన్న గుంతలను గ్రామ ప్రజలతో కలిసి కంకర,మట్టితో పూడ్చివేశారు.మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ బోనకల్ వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంతలతో కార్మికులు,ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని,వర్షం వస్తే గుంతల్లో నీరు ఉండి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.దీంతో శ్రమదానం చేసి సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన మాజీ జెడ్పీటీసీ కొండకి,మాజీ సర్పంచ్ తిరుపతిరావుకి గ్రామ ప్రజలు,వాహనదారులు ధన్యవాదాలు తెలిపి అభినందించారు.

## పేద విద్యార్థులకు ఎస్ఐ నరేష్ ఆర్థిక సాయం.



ముదిగొండ జూలై 24(ప్రజా జ్యోతి) : మండలంలో పాత లక్ష్మీపు రం, పమ్మి గ్రామాలకు చెందిన మల్లెమడుగు వేణు, యలశెట్టి దివ్య చదువుతున్న,చదువులకు పేదరికం అడ్డురావడంతో చదువులో ముందుకు పోలేకపోతున్న విషయాన్ని తెలుసుకున్న ముదిగొండ ఎస్సై గజ్జెల నరేష్ ఇద్దరు పేద విద్యార్థులకు బుధవారం ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.మల్లెమడుగు వేణుకు రూ 4వేలు,యలశెట్టి దివ్యకు రూ 10 వేలు అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్థులకు చదువు భారం కాకూడదని,విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.తనకు అవకాశం వచ్చిన ప్రతి సారి తన వంతు బాధ్యతగా సహాయం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు.సహాయం చేసే స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్సై గజ్జెల గజ్జల నరేష్ కోరారు.

## ప్రతి బుధవారం నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మండల విద్యాశాఖ అధికారి మోదుగు సామ్సన్-**



చింతకాని జులై 24 ప్రజా జ్యోతి:- ,ప్రతి బుధవారం చిం తకాని మండల విద్యా శాఖ అధికారి గౌరవ మోదుగు శాంసన్ గారి పర్యవేక్షణలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరుగుతోంది, దాన్లో భాగంగా ఈరోజు ఉదయం చింతకాని మండల పరిధిలోని హై స్కూల్ ఆవరణలో గల లచ్చగూడెం భవిత కేంద్రం లో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపుకు శారీరక మరియు పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి వైకల్యాలతో బాధపడుతున్న 19 సంవత్సరాలలోపు చిన్నారులు వారి తల్లిదండ్రులతో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు, ఈ కార్యక్రమంలో లచ్చగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోటి కన్యాదానం శశి కుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు శారీర క వైకల్యం గల చిన్నారులకు నిర్వహిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ క్యాంపుకు ప్రతి బుధవారం తమ పిల్లలను తీసుకుని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో శారీరక వైకల్యం బాధపడుతున్న బాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, మరియు. ఫిజియోథెరపీ వైద్యురాలు శ్రీమతి వి. వసంత, లచ్చగూడెం అంగన్వాడి పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి గూని రమాదేవి,మరియు దివ్యాంగ బాలబాలికల మండల ఉపాధ్యాయుడు, కవి కొండల శ్రీనివాస కృష్ణారావు ఐఈ ఆర్ పి, భూక్యా దస్లి కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు

## దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..



తల్లాడ, జులై 24 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీలో సత్తుపల్లి శాసనసభ్యురాలు. డాక్టర్. మట్టా రాగమాయి దయానంద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు. పగడాల లచ్చిరెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి మురళీకృష్ణ. తాటి.అప్పారావు, దేవరపల్లి గణేష్. ఈలప్రోలు బసవయ్య, ఈలప్రోలు. భాస్కర్. భూక్య. వెంకటేశ్వరావు.మడిపల్లి బాబు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





### పాల్గొన్న కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు

ఖమ్మం జూలై 24 ప్రజా జ్యోతి. : గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా వారి జన్మదిన వేడుకలు ఖమ్మం నగర %దీ=ూ% పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తొలుత స్థానిక 53వ, డివిజన్ ఎన్ఎస్పి క్యాంప్ రామాలయం రోడ్డు నందు మొక్కలు నాటి అనంతరం జీవన సంధ్య వృద్ధాశ్రమం నందు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియపరిచారు అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణి పంపిణీ చేశారు ,

24వ, డివిజన్ మహిళా నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా ఆధ్వర్యంలో వారి డివిజన్ నందు ఇంటి పెద్దదిక్కు కోల్పోయి వారి పిల్లలకు స్కూల్ ఫీజు కట్టలేని దుస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబానికి పిల్లల స్కూల్ ఫీజ్ మరియు దుస్తులు నిత్యావసర సరుకులు పంపిణి చేసి కేక్ కటింగ్ చేసినారు,23వ,డివిజన్ యూత్ నాయకుడు మునాఫ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు చెట్లు నాటే కార్యక్రమం చేయడం జరిగింది తదనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కలవకుంట్ల తారక రామారావు ఉద్యమ ప్రస్థానం లోనే కాదు ,తెలంగాణ ఉజ్వల ప్రగతి ప్రస్థానంలోనూ చెరగని ముద్ర వేసుకున్నారు, ఆగమైతది అనుకున్న హైదరాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు ,తన చమటను, తన రక్తాన్ని ,తన మేధస్సును, తెలంగాణ ఎకనామిక్ ఇంజన్ కు ఇంధనంగా మలిచి యువత భవితకు బంగారు బాటలు వేసిన దార్శనికుడు ,దిగ్గజ కంపెనీలన్నింటికీ తెలంగాణను డ్రీమ్ డిస్టినేషన్ గా ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్ గా మార్చిన పట్టువదలని విక్రమార్కుడు, సంక్షేమం సముద్రమంతా అభివృద్ధి ఆకాశమంతా అన్నట్టుగా సాగిన పదేళ్ల పాలనకు పునాది రాళ్లు వేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నవతరం విజనరీ %ఖ=%,సిరిసిల్ల నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కామన్ మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు ప్రతి ఒక్కరిని మెప్పించి ఒప్పించిన ధీరోదాత్తమైన నాయకుడు కేటీఆర్, తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏకైక ఆశయంగా ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదం తొక్కుతున్న కార్య దక్షుడు మన కల్వకుంట్ల తారక రాముడు ,కేటీఆర్ కి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేగుచుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు ఈకార్యక్రమంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పల్లా రోస్ లీనా,పగడాల శ్రీవిద్య, మోతారపు శ్రావణీ సుధాకర్ , రుద్ర గాని ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, దండా జ్యోతి రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్,మొక్కల రాజేష్, %దీ=ూ% పార్టీ నాయకులు మచ్చ నరేందర్, పళ్ళ రాజశేఖర్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు తాజ్, న్యాయవాది జేఏసీ నాయకులు బిచ్చల తిరుమలరావు,దేవ భక్తిని కిషోర్, %జఖు% కిరణ్ ,నగర ప్రచార కార్యదర్శి షకీనా, ఉస్మాన్, చంద్రకాని శ్రీనివాస్, షేక్ అబ్బాస్,సైదా హుస్సేన్, ఖాసిం,ఆరెంపుల వీరభద్రం, మాతంగి అనిల్ ,నెమలి కిషోర్ ,నార్మళ్ళ వెంకన్న, సూత్రాల శ్రీనివాస్, ఇలియాజ్, బండారు శ్రీనివాస్,తలారి కిట్టు, ఖాదర్, వెంకట్, చంద్రకాంత్ లింగయ్య, ఆలకుంట రవి, ఎల్లయ్య,గుంటి రాజు, పిట్టల హరి, శ్రీను,బొల్లం నరసింహారావు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎస్ఎనల్ నుఆదరించండి

### ప్రజలపై భారాన్ని మోపిన ప్రైవేట్ టెలికం సంస్థలు

### ఖమ్మంలో ఉద్యోగుల ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి జులై 24 ప్రజాజ్యోతి.

ప్రైవేట్ టెలికం సంస్థలు మొబైల్ ఛార్జీలను విపరీతంగా పెంచి వినియోగదారుల భారాన్నిమోపాయని బిఎస్ఎన్ఎల్ డిజిఎం దుంపల శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థయైన బిఎస్ఎన్ఎల్వినియోగదారులకు ఆకర్షణీయమైన ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చిందని ప్రజలపై ఎటువంటి అదనపు భారాన్ని మోపడం లేదని ఆయన తెలిపారు. బుధవారం బిఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు, ఫ్రాంఛైజీలుఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వరంగ సంస్థ అని దానిని పరిరక్షించడం భారతీయ పౌరుని బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను బిఎస్ఎన్ఎల్ సంస్థరీఛార్జ్ ధరలను పెంచబోదని ఆయన స్పష్టం చేశారు. రూ.199లకే రీఛార్జ్ 2జిబి డేటాను నెలకు అందిస్తున్నామనిరూ.249లతో రీఛార్జ్ చేసుకుంటే 2జిబి డేటాతో పాటు అన్లిమిటెడ్ కాల్స్, 45 రోజుల వ్యాలిటీని వినియోగించుకోవచ్చునన్నారు. ఖమ్మంజిల్లాలో 2జి, 3జి కలుపుకుని మొత్తం 390 టవర్లు ఉన్నాయని వీటితో పాటు 47 4జి టవర్లు రాబోతున్నాయని శ్రీనివాసరావు తెలిపారు. ఆగష్టు నాటికి ఖమ్మంజిల్లాలో 4జి నెట్వర్క్పనిచేయడానికి బిఎస్ఎన్ఎల్ సిద్దంగా ఉందని ఆయన తెలిపారు. బిఎస్ఎన్ఎల్కు వినియోగదారుల సంఖ్యగణనీయంగా పెరుగుతుందని 15 రోజుల వ్యవధిలోనే 10వేల మంది ప్రైవేట్ టెలికం సంస్థల నుండి బిఎస్ఎన్ఎల్మొబైల్ కస్టమర్లుగా రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో ఏజిఎం సుష్మా, గోవింద్, రామ్కుమార్, "సుధీర్, శ్రీనివాసరావు, కేలోత్ రాంబాబు, యూనియన్ నేతలు దుర్గారావు, సాంబశివరావు, పున్నారావు, ఎస్టఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ బిఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైమయూరిసెంటర్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహా కూడలి బైపాస్ రోడ్డు మీదుగా సాగింది.



# పి డి ఎస్ యు కార్యకర్తల పై అక్రమ కేసులు,అరెస్టులను వెంటనే ఆపాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

ఖమ్మం జూలై 24 ప్రజాజ్యోతి. : ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఏసిపి రమణమూర్తి కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధుమాట్లాడుతూ.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU), క్రమశిక్షణ కలిగినటువంటి సంఘం. ప్రజాస్వామ్య విధంగా విద్యార్థి సమస్యలపై పనిచేస్తుంది. తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ సంస్థకు సమాజంలో మంచి పేరు ఉంది. అందరి అభినందనలు పొందినటువంటి సంస్థ. క్రమశిక్షణకు పెట్టింది పేరు గా ఉంది. మా సంస్థను దెబ్బతీయటానికి ఈ సంస్థలో పనిచేస్తున్నటువంటి ఖమ్మం జిల్లా కార్యదర్శి జి మస్తాన్ మరియు కార్యకర్తలను జిల్లా నాయకత్వాన్ని అరెస్టు చేయడం అక్రమ కేసులు పెడుతూ మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. ముఖ్యంగా ఖమ్మం టూ టౌన్ సీఐ బాలకృష్ణ ఇప్పటికే 4 సార్లు ఎటువంటి కారణాలు లేకుండా అరెస్టు చేయడం గంటల తరబడి స్టేషన్ నిర్బంధించడం మానసికంగా వేధించడం జరుగుతున్నది. అగౌరవపరచడం అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ వాడటం జరుగుతున్నది.

రాష్ట్రంలో మా సంస్థకు సంబంధాలను కార్యక్రమాలు ఎవరు పిలుపునిచ్చిన మా సంస్థకు సంబంధించిన మస్తాన్ తదితరులను అరెస్టు చేస్తూ రాత్రి పగలు లేకుండా ఎక్కడబడితే అక్కడ అరెస్టులు కొనసాగిస్తున్నారు. మా విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

ఇందులో భాగంగానే 23-07-2024 నాడు మస్తాన్ ఆరోగ్యం బాగాలేక అమృత హాస్పిటల్ లో ఉండగా అర్ధరాత్రి 12 గంటల సమయం లో అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. మస్తాన్ రేపు ఉదయం పోలీస్ స్టేషన్ కు వచ్చి కలుస్తాను అని చెప్పినా వినకుండా



బలవంతం అరెస్టు చేయడానికి టూ టౌన్ సిఐ బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో ప్రయత్నించారు మా వాళ్లు నిరసన వ్యక్తం చేశారు అయినా వినకుండా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మద్యం సేవించి విద్యార్థి సంఘ నాయకులు హాస్పిటల్లో ఉండగా పరామర్శించగా మా రాష్ట్ర నాయకులు వచ్చారు వారితో పోలీసులు దురుసుగా మాట్లాడారు.

సిఐ బాలకృష్ణ గారు విద్యార్థి సంఘ నాయకుల పై తప్పుడు కేసులు పెడితే చిత్రహింసల గురిచేస్తున్నారు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఈ అక్రమ అరెస్టులను ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ ఖమ్మం డివిజన్ కోళ్ల లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి కాసిం సుభాన్ జానకి మోహన్ రావు సుదర్శన్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి జి మస్తాన్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆ బోరు వాటర్ మాకు వద్దు బాబోయ్.

### బోరు వాటర్ తో స్కిన్ ఎలర్జీ. కాస్త పట్టించుకోండి అని వేడుకోలు.





కూసుమంచి జులై 24 ప్రజా జ్యోతి : ఆ బోరు నీళ్లు మాకు వద్దు బాబోయ్ అంటున్నారు దళిత కాలని వాసులు. కూసుమంచి మండలం తురకగూడెం ఎస్సీ కాలనీ వాసులు బోరు నీళ్ల వాడడం వల్ల స్కిన్ ఎలర్జీ వస్తుందని అంటున్నారు. ఆ ఎస్సీ కాలనికి దగ్గరలోని స్మశాన వాటికలో వేసిన బోరు నుండి వాటర్ సరఫరా చేస్తున్నారు. ఆ నీళ్ళతో స్నానం చేయడం వలన కాలని వాసులకి వంటిపై బుర్దలు వచ్చి స్కిన్ ఎలర్జీ వస్తుందని బాధను వ్యక్తం చేస్తున్నారు. ఆ నీళ్లు మాకు వద్దు అంటున్నారు. గతంలో పాలేరు నుండి వచ్చే వాటర్ సరఫరాను కాలనికి ఆపేసి కొత్తగా బోరు వాటర్ ను సరఫరా చేస్తున్నారు. ఆ నీళ్ళతో స్నానం చేసిన తర్వాత ఎలర్జీ మొదలైనట్లు చెపుతున్నారు. ఇదే విషయాన్ని గ్రామ పంచాయితీ సెక్రటరీకి అనేక మార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మరల అదే బోరు వాటర్ సరఫరా చేస్తున్నారని చెపుతున్నారు. వెంటనే బోరు వాటర్ ను ఆపేసి పాలేరు వాటర్ ను సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సీతారామకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఓటు ప్రసాద్



ఖమ్మం జులై 24 ప్రజా జ్యోతి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే సీతారామ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో జిల్లాకు ప్రాధాన్యతనివ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంజిల్లా నుంచి తొలిసారిగా ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్కకు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం దక్కిందని ఖమ్మంజిల్లా అనేక సంవత్సరాలుగా వివక్షకు గురవుతుందని దానిని –దృష్టిలో పెట్టుకుని నిధుల కేటాయింపులో ప్రాధాన్యతనివ్వాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో సీతారామ ప్రాజెక్టు –నిర్లక్ష్యానికి గురైందని ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు నిధుల కేటాయింపు సరైన రీతిలో లేకపోవడం వల్ల జాప్యం –జరిగిందని ఇప్పటికైనా పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి వీలైనంత త్వరలో ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన కోరారు. జిల్లా పరిస్థితులకు అనుగుణంగా విద్య, వైద్య రంగాలకు నిధులు కేటాయించాలని మధ్యతరహా ప్రాజెక్టులు –సరైన మరమ్మతులు లేక సాగునీటిని అందించడం లేదని కాలువలు, ప్రాజెక్టుల ఆధునీకరణకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. ఖమ్మంజిల్లా పారిశ్రామికంగా వివక్షకు గురైందని ఈ బడ్జెట్లో ఖమ్మంజిల్లాకు సంబంధించి పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం చుట్టాలని ప్రసాద్ కోరారు. ప్రజలపై భారం వేయకుండా ప్రజలు మెచ్చే బడ్జెట్ను ప్రవేశపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. గత పదేళ్లుగా ప్రవేశపెట్టిన ఏ బడ్జెట్ లక్ష్యాలను చేరుకోలేదని ఈ దఫా – అటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని ప్రసాద్ సూచించారు.

## ఘనంగా గాదె చెన్నారావు జన్మదిన వేడుకలు.



సత్తుపల్లి జులై24 ప్రజా జ్యోతి ఆర్ సి.: సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె చెన్నారావు జన్మదిన వేడుకలు బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపినారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో దోమ ఆనంద్ బాబు, మట్టా చెన్నారావు, కమల్ పాష, గణేష్, కృష్ణవంశీ, దోమ దీపక్, గుంజ నాగరాజు, కిన్నెర మణి,రాంబాబు చౌదరి, మనుకోట ప్రసాద్, శేఖర్, సారథి రెడ్డి తదితరులు ఉన్నారు.

## కందుకూరి రాము కు నివాళులర్పించిన రిక్కబజార్ స్కూల్ మిత్ర బృందం



ఖమ్మం జులై 24 ప్రజా జ్యోతి. ఖమ్మం నగర వాసి ప్రస్తుత మధిర మున్సిపాలిటీ ఆర్.ఐ ఇటీవల గుండెపోటు తో ఆకస్మికంగా మరణించారు. ఆయన దశదిన కర్మ బుధవారం ఖమ్మం లో టివిఎన్జిఓ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ స్నేహితుడు కందుకూరి రాము అకాల మరణం చాలా బాధాకరమణి వారు నివాలూలర్పించారు. కందుకూరి రాము ఆత్మకు శాంతి కలగాలని వారు ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో రాము తనయుడు కందుకూరి వివేక్, మరియు రిక్కాబజార్ ఉన్నత పాఠశాల 1993 బ్యాచ్ మిత్రులు ఫిరంగి శ్రీనివాస్, షేక్ అఫ్జల్ మియా, రైల్వే వెంకటేశ్వర్లు, జక్కుల వెంకట రమణ, సింగారపు ఈశ్వర్, చౌడబోయిన శ్రీనివాస్, కన్నెకంటి కృష్ణాచారి అడపా మధుమోహన్, షేక్ జాకీర్ హుస్సేన్, గోనుకంటి గోవింద్, షేక్ జమీల్, పోలీస్ రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వల్లెపు లింగయ్య, యండి. షాహెద్, టీచర్ సతీష్, డీఇఓ ఆఫీస్ పూర్ణ ప్రసాద్, టి.శ్రీనివాస్, బనాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె సమస్యతో బాధపడుతున్న దుర్గ ను ఆదుకోండి



కల్లూరు జులై 24(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కప్పలబంధం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంచాల వెంకటేశ్వర్లు,చైతన్యల పెద్ద కుమార్తె మంచాల దుర్గ (9) చిన్ననాటి నుండి గుండె సమస్య తో బాధపడుతుంది.పేద కుటుంబం కావటంతో ఏమి చేయాలో అర్థం కాక ఆమె తల్లి దండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ఆపరేషన్ కు లక్షల్లో ఖర్చవుతుంది అని తెలిసి ఆర్థిక స్థోమత లేక పాప నరకయాతన పడుతుంటే చూడలేకపోతున్నామని మా యందు దయ ఉంచి మా పాపకు ప్రాణ భిక్ష పెట్టండి అంటూ దాతల కోసం ఎదురుచూస్తున్నారు.సాయం చేయదలచుకున్న వారు ఫోన్ పే లేదా అకౌంట్ నెంబర్ కు పంపించగలరు.ఫోన్ పే నంబర్: సెల్:9985867019.ఎస్బిఐ అకౌంట్ నెంబర్: 62257884064 (ఐఎఫ్ఎస్సి కోడ్: SBIN 0020989)
% కల్లూరు బ్రాంచ్